**విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ అంశములపై నిర్ణయము కొరకు ది.26-03-2014న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

1/1703 - విజయవాడ నగరపాలక సంస్థ నిర్వహించుచున్న రాజీవ్ గాంధీ పార్కునందు పిల్లలకు ఉత్సాహాన్ని యిచ్చే ఆట పరికరములు ప్రస్తుత్తం వినియోగములో లేవు. సదరు పార్కునకు రోజుకు 1000 మంది సందర్శకులు వచ్చుచున్నారు. పిల్లల ఆట పరికరముల సదుపాయము ఉన్న యింకనూ సందర్శకులు పెరిగే అవకాశం వున్నది. కాగా శ్రీ.ఎ.రహీమ్ విజయవాడ అనువారు చాలా కాలం నుండి 30.04.2012 వరకు 3 ఆట పరికరములు అనగా (1) కప్స్ - గో- రౌండ్ (2) టాయ్ జీప్ (3) బెలూన్ ఐటమ్ (ఇన్ ఫ్లేటబుల్ ఐటమ్) అను పిల్లల ఆట పరికరములను "ఐటమ్ వైస్" లీజు ప్రకారం రాజీవ్ గాంధీ పార్కులో నడిపే వారు. ఈ ఆట పరికరములు 12 సంవత్సరముల వయస్సులోపు పిల్లలకు ఆకర్షణగా ఉండెడివి కాగా ప్రత్యామ్నాయ EOI టెండర్ల నిమిత్తం అతని లీజును 01.05.2012 నుండి నిలుపుదల చేయడమైనది. తదుపరి రాజీవ్ గాంధీ పార్కు నందలి ఖాళీ స్థలములో వివిధ ఎమ్యూజ్‌మెంట్ ఐటెమ్స్‌ను ఏర్పాటు చేయుటకు ఆసక్తిగల ఏజన్సీల వారు వారి స్వంత పెట్టుబడితో ఏర్పాటు చేసి వారే నడుపుకొనుటకు మరియు నగరపాలక సంస్థకు లీజు మరియు టికెట్ ధర నందు షేరు చెల్లించుటకుగాను EOI టెండర్లు పిలువగా వచ్చిన నలుగురు టెండరుదార్లుకు ఆయా ఎమ్యూజ్‌మెంట్ ఐటమ్స్ ఏర్పాటుకై లీజు కిచ్చు నిమిత్తం స్థాయీ సంఘము నందు ఆమోదం కొరకు సమర్పించగా, స్థాయీ సంఘం వారు ది.05.09.2013 న తీర్మానం నెం.1398, 1399, 1400 మరియు 1401 లందు "ఫండ్స్ సేకరించుటకుగాను వైస్ - చైర్మెన్, ఉడా, ఎం.ఎల్.ఏ మరియు ఎం.పి.లను కోరవలసినదిగా" తీర్మానించడమైనది. ఆ ప్రకారము వి.సి., ఉడా వారికి లేఖ వ్రాయడమైనది. కాగా వారి నుండి ఇప్పటి వరకు ఏవిధమైన ప్రత్యుత్తరము వచ్చియుండలేదు.

యిట్టి పరిస్థితులలో శ్రీ ఎ. రహీమ్ విజయవాడ వారు పై మూడు ఆట పరికరములు తిరిగి రాజీవ్‌గాంధీపార్కులో ఏర్పాటు చేయుటకు పలు దపాలుగా అనుమతి కోరియున్నారు లీజు నిలుపుదల సమయమునకు శ్రీ ఎ.రహీమ్ పై మూడు ఆటపరికరములకు కలిపి సంవత్సరమునకు రూ.69,552/-లు లీజుమొత్తము చెల్లించేవారు కాగా ప్రస్తుతం శ్రీ రహీమ్ యిదివరలో చెల్లించిన లీజు కంటే హెచ్చు లీజు చెల్లించుటకు అంగీకరించియున్నారు కావున రాజీవ్ గాంధీ పార్కు నందు ప్రస్తుతం వినియోగంలో వున్న క్రికెట్ మరియు బంగీజంప్ లీజుదారుడు చెల్లించుచున్న లీజు రేటు ప్రకారము తాత్కాలికముగా పై మూడు ఆట పరికరములకు అవసరమగుస్థలము ఎరియా పద్దతిపై లీజుకు యిచ్చు అవకాశం కలదు కావున శ్రీ ఎ.రహీమ్‌నకు తాత్కాలికముగా, ప్రత్యామ్నాయ టెండర్ ఏర్పాటులోగా "ఏరియా పద్దతి పై" ఒక సంవత్సరంపాటు 150 sq.m పరిధిలో పైన పేర్కొన్న ఆట పరికరములను ఏర్పాటు చేసుకొనుటకు మరియు సంవత్సరమునకు రు.1,53,797/- (అక్షరాల ఒక లక్ష యాభై మూడు వేల ఏడు వందల తొంభై ఏడు రూపాయలు) లీజు మొత్తము త్రైమాసిక చెల్లింపులు ముందస్తుగా చేయుటకు మరియు క్రింది షరతులతో కమీషనర్ గారిచే ది.13.02.2014 న HMC ACT 1955 సెక్షన్ 148(1) ప్రకారం ఆమోదించబడినది.

(1) ఒక నెల లీజు మొత్తం రు.12,816/-లు సెక్యూరిటీ డిపాజిట్‌గా నగరపాలక సంస్థకు చెల్లించవలెను (2) సదరు సెక్యూరిటీ డిపాజిట్ మొత్తము ఆఖరి త్రైమాసిక లీజు నందు ఎడ్జస్ట్ చేయబడును లేదా లీజు అగ్రిమెంటు కండిషనులను లీజుదారుడు ఉల్లంఘించిన యెడల నగరపాలక సంస్థ ఖజానాకు జమ చేయబడును (3) నగరపాలక సంస్థ అవసరముల దృష్ట్యా ఒక నెల ముందస్తు నోటీస్‌తో లీజు రద్దు చేయబడును

కావున యితర షరతులతో పాటు పైన పేర్కొన్న షరతులతో శ్రీ ఎ.రహీమ్, విజయవాడ వారు రాజీవ్ గాంధీ పార్కులో పై ఆట పరికరములు ఒక సంవత్సరం పాటు ఏర్పాటు చేయుటకు ఇచ్చుచున్న లీజు ఉత్తర్వులు సెక్షన్-148 (1), HMC ACT 1955 ప్రకారం స్థాయీ సంఘము వారి సమాచారం నిమిత్తం సమర్పించిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.H1-26108 / 2004).

2/1704 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని అవుట్ డోర్ ప్రకటనల పన్ను ద్వారా హెచ్చు ఆదాయం పొందుటకుగాను ప్రైయివేటు సంస్థలకు ప్రకటనల పన్ను వసూలు చేసుకొను హక్కును 2002 సంవత్సరము నుండి టెండర్-కం-బహిరంగ వేలము ద్వారా కేటాయించబడుచున్నది. ఆ ప్రకారం ది.1-12-2002 నుండి ది.30-11-2007 వరకు 5 సంవత్సరములపాటు M/s. సుప్రా యాడ్స్ వారికి మొదటి సంవత్సరము రూ.1.62 కోట్లకు ప్రతి సంవత్సరము 10% పెంపుదలపై కేటాయించబడినది. తిరిగి ది.1-12-2007 నుండి ది.30-10-2010 వరకు అనగా 3 సంవత్సరములకు ప్రకటనల పన్ను వసూలు చేసుకొను హక్కును టెండర్-కం-బహిరంగ వేలము ద్వారా M/s. సుప్రా యాడ్స్ వారికి మొదటి సంవత్సరము రూ.3.69 కోట్లకు ప్రతి సంవత్సరము 15 శాతం పెంపుదలపై కేటాయించబడినది.

తిరిగి ది.1-12-2010 నుండి 30-11-2013 వరకు 3 సంవత్సరములకు ప్రకటనల పన్ను వసూలు చేసుకొను హక్కు టెండర్-కం-బహిరంగ వేలము ద్వారా హెచ్చు మొత్తం ఆఫర్ చేసిన M/s. ప్రకాష్ ఆర్ట్స్, విజయవాడ వారికి రూ.5.54 కోట్లకు ప్రతి సంవత్సరం 15% పెంపుదలపై ఈ క్రింది విధముగా కేటాయించడమైనది.

| | | |
|---|---|---|
| 1-12-2010 నుండి 30-11-2011 | - | రూ.5,54,00,000-00 |
| 1-12-2011 నుండి 30-11-2012 | - | రూ.6,37,10,000-00 |
| 1-12-2012 నుండి 30-11-2013 | - | రూ.7,32,66,500-00 |

M/s. ప్రకాష్ ఆర్ట్స్, విజయవాడ వారికి కేటాయించబడిన కాంట్రాక్ట్ గడువు ది.30-11-2013తో ముగిసియున్నది.

ప్రభుత్వము వారు ప్రకటనల పాలసీ మరియు ప్రకటనలపై ఆదాయము పెంచు విషయమై ప్రిన్సిపల్ సెక్రటరీ, యం .ఏ. & యు.డి. డిపార్టుమెంట్ ఛైర్మన్‌గా కమిటీని ఏర్పాటు చేసియున్నారు. సదరు కమిటీ నివేదిక రావలసియున్నది.

ప్రకటనల పన్ను వసూలు కాంట్రాక్టు గడువు ది.30-11-2013తో ముగిసియున్నందున, ప్రభుత్వము వారు ప్రకటనల పాలసీపై నిర్ణయం తీసుకొనవలసి యున్నందున ప్రకటనల పన్ను వసూలు కాంట్రాక్టు ది.1-12-2013 నుండి ది.31-03-2014 వరకు 20% పెంపుదలపై (అనగా కాంట్రాక్టు ప్రకారం చివరి సంవత్సరము చెల్లించిన రూ.7,32,66,500/-లపై) కాంట్రాక్టు గడువు పొడిగించుచూ కౌన్సిల్ వారి తీర్మానము నెం.2/238, తేది: 23-01-2014న ప్రతిపాదన ఆమోదించియున్నారు.

సదరు తీర్మానము ప్రకారము M/s. ప్రకాష్ ఆర్ట్స్, విజయవాడ వారు డిసెంబరు, జనవరి, ఫిబ్రవరి నెలలకు ప్రకటనల పన్ను చెల్లించియున్నారు.

కౌన్సిల్ తీర్మానము ప్రకారము పెంచిన కాంట్రాక్టు గడువు ది.31-03-2014తో ముగియును.

అయితే ప్రకటనల పన్నుపై ప్రభుత్వ పాలసీపై తుది నిర్ణయం వచ్చియుండలేదు. ఈ లోపుగా ఒక సంవత్సరమునకు ప్రకటనల పన్ను వసూలుకుగాను టెండర్-కం-ఓపెన్ ఆక్షన్ నిర్వహించుటకు, అందుకుగాను టెండర్ నోటిఫికేషన్ జారీ చేయుటకు నిర్ణయించడమైనది.

కావున, ది.1-04-2014 నుండి ది.31-03-2015 వరకు ఒక సంవత్సరము ప్రకటనల పన్ను వసూలు చేయుటకు ప్రైయివేట్ సంస్థలకు కాంట్రాక్ట్ యిచ్చుటకు టెండర్స్ పిలుచుటకు మరియు రూ.8,79,19,800/-లు అప్‌సెట్ వ్యాల్యూగా (అనగా 20 శాతం పెంపుదలపై) నిర్ణయించుటకు స్థాయీ సంఘము వారికి సమాచారము నిమిత్తం వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.జి1-163030/10)

3/1705- విజయవాడ పటమట పంట కాలువ రోడ్డు నుండి గురునానక్ నగర్ మెయిన్ రోడ్డునకు కలుపు 80 అడుగుల మాస్టరు ప్లాను రోడ్డు ఏర్పాటు చేయు నిమిత్తము శ్రీమతి యం.అమిత మరియు 8 మంది ఇతరులు వారికి చెందిన స్థలము 520 చ.గ.లు ఉచితముగా ఇచ్చుటకు మరియు 1560 చ.గ.లకు గాను నష్ట పరిహారముగా స్థల మార్పిడి చేయు పద్ధతి పై కౌన్సిలు తీర్మానము నెం: 265, తేది: 03-12-1998 అనుసరించి స్వాధీనము చేసుకొనడమైనది. భూమి యజమానులు గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో W.P.No: 20774/2010 గల దావాను నగరపాలక సంస్థ పై నష్టపరిహారము విషయము వేసినారు. సదరు దావా జరుగుతున్న సమయములో స్థల యజమానులతో ది.23-10-2010వ తేదీన జరిగిన సమావేశములో ఒక మెమోరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్‌నకు అంగీకరించడమైనది మరియు భూమి యజమానులకు ఇవ్వవలసిన 1560 చ.గ.ల స్థలము బదులు 1291.81 చ.గ.ల విస్తీర్ణము గల మూడు స్థలములుగా స్వాధీనము చేసి యున్నందున, కోర్టు వారు సదరు దావాలో ఒప్పంద పత్రము నందలి అంశములు పూర్తి చేయు విషయమై పిటీషనుదారులకు స్వేచ్ఛను కల్పిస్తూ సదరు దావా డిస్పోస్ చేయడమైనది.

కాగా భూ యజమానులు, సదరు MoU నందు పేర్కొనబడిన అంశములు పూర్తి స్థాయిలో అమలు చేయలేదని, అప్పటి వరకూ వారి స్థలములో రోడ్డు వేయరాదని కోరుతూ, మరల W.P.No: 26742/2012 ద్వారా గౌరవనీయ హైకోర్టు నందు దావా వేసియున్నారు.

పిటీషనుదారులు కోరిన విధముగా సదరు విషయమును శాశ్వతముగా పరిష్కరించుటకు గాను, వారికి ఈ క్రింది తెలిపిన విధముగా TDR బాండ్లు మంజూరు చేయడమైనది.

1) 660.80 చ.గ.ల బాండు 1:2 నిష్పత్తిలో మార్కెట్టు విలువ తేడాల ప్రకారము మరియు స్థలము విస్తీర్ణము నందలి తేడాల ప్రకారము మంజూరు చేయడమైనది.

2) 540 చ.గ.ల బాండు 1:1 నిష్పత్తిలో భూమి యజమానులు మంజూరు కాబడిన ప్లానులో చూపిన అదనపు అంతస్తు నిర్మించనందున, మంజూరు చేయడమైనది.

కాగా సదరు బాండ్లు స్వీకరించిననూ, గౌరవనీయ హైకోర్టు నందు వేసిన దావా W.P. No: 26742/2012ను ఉపసంహరించుకొని యుండలేదు మరియు MOU నందలి మిగిలిన రెండు విషయములు అనగా భవన నిర్మాణ ఫీజులు వాపసు చేయుట మరియు సదరు రోడ్డునకు NSM & KPR రోడ్డుగా నామకరణము చేయవలసినదిగా కోరుచూ ది.08-01-2014న శ్రీ కె.పి.రావు, శ్రీమతి యం.అమిత మరియు ఇతరుల తరపున జి.పి.ఏ.హోల్డరు, శ్రీ కె.పి.రావు, విజయవాడ వారు అర్జీ దాఖలు చేసియున్నారు.

నగరపాలక సంస్థచే అప్పగించబడిన 3 స్థలములలో రెండింటిలో భవన నిర్మాణములు కార్పోరేషను అనుమతించిన ప్లానుతో జరిగియున్నవి. 3వ స్థలములో భవన నిర్మాణమునకు అనుమతి మంజూరు చేయడమైనది. భూమి యజమానులు కోరిన ఈ దిగువ పేర్కొనిన అంశములు భవన నిర్మాణ సమయములో అప్పటి నిబంధనల ప్రకారము పరిశీలించబడునని MOU నందు పేర్కొనబడినది.

1) భవన నిర్మాణ ఫీజులు వాపసు చేయుట.

2) సదరు రోడ్డునకు నల్లూరి సరస్వతమ్మ రోడ్డుగా నామకరణము చేయుట.

పై రెండు అంశములు పరిష్కరించిన యెడల కోర్టులో పెండింగులో ఉన్న సదరు దావాను వెంటనే ఉపసంహరించుకొనుటకు సిద్ధముగా ఉన్నారని తెలియపరచియున్నారు.

కాగా అర్జీదారులు లేబర్ సెస్సు కాకుండా భవన నిర్మాణ అనుమతి ఫీజుల నిమిత్తము కార్పోరేషనుకు రూ.7,97,209/-లు చెల్లించియున్నారు. కావున, సదరు విషయమును శాశ్వతముగా పరిష్కరించుటకుగాను, పై మూడు స్థలములలో భవన నిర్మాణ అనుమతులకు చెల్లించిన రూ.7,97,209/-లు వాపసు చేయు విషయమై స్థాయీ సంఘము వారి ముందుంచగా స్థాయీ సంఘము వారు తమ తీర్మానము నెం:1699, తేది: 28-02-2014 గల తీర్మానములో

ప్రతిపాదితులతో సంప్రదింపులు జరిపిన పిదప పూర్తి సమాచారముతో స్థాయీ సంఘము వారి ముందుంచవలసినదిగా తీర్మానించియున్నారు.

ఇందుపై సంబంధిత ప్రతిపాదితులతో సంప్రదింపులు జరుపగా, కోర్టులో పెండింగులో ఉన్న దావాను ఉపసంహరించుకొనుచున్నానని అఫిడవిట్ ఇచ్చియున్నారు.

కావున పై అంశముపై తగు నిర్ణయము తీసుకొనుటకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచుతూ వ్రాయబడిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(ఆర్.సి.జి2-101440/2013)

4/1706 - విజయవాడ నగరపాలక సంస్థ, వెహికల్ డిపో నందు కార్పోరేషన్ యొక్క ఎయిర్ టెక్, జె.సి.బి., ప్రొక్లయిన్ మరియు బాబ్‌కాట్ వాహనములను నడుపుటకు డ్రైవర్లు మరియు హెల్పర్లు యొక్క కాంట్రాక్టు కాల పరిమితి ది.31-03-2014తో ముగియుచున్నందున అవసరమైన సిబ్బందిని వినియోగించుకొనుటకు వీరికి 23 మంది సిబ్బంది అవసరము అగుచున్నది. వీరికి ది.01-04-2014 నుండి 31-03-2015 (365 రోజులకు) వేతనాలు చెల్లించుటకు అగు ఖర్చు సుమారు రూ.32,30,500/-లు అంచనాలు తయారు చేయడమైనది. కావున, సదరు సిబ్బందికి 12 నెలల కాలమునకు జీతములు చెల్లించుట కొరకు రూ.32,30,500/-లు నగరపాలక సంస్థ జనరల్ నిధుల నుండి మంజూరు చేయుటకు స్థాయీ సంఘము వారి చర్చనీయాంశము కొరకు వ్రాసిన ప్రియాంబులు ఆమోదము కొరకు వుంచడమైనది.
(ఆర్.సి.వి1-103177/14).

5/1707 - విజయవాడ నగరపాలక సంస్థ, వెహికల్ డిపో నందు కార్పోరేషన్ యొక్క వాహనముల రిపేర్ల నిమిత్తము వివిధ కేటగిరీలలో మెకానిక్‌లు మరియు హెల్పర్లు యొక్క కాంట్రాక్టు కాల పరిమితి ది.31-03-2014తో ముగియుచున్నందున అవసరమైన సిబ్బందిని వినియోగించుకొనుటకు వీరికి 25 మంది సిబ్బంది అవసరము అగుచున్నది. వీరికి ది.01-04-2014 నుండి ది.31-03-2015 (365 రోజులకు) వేతనాలు చెల్లించుటకు అగు ఖర్చు సుమారు రూ.35,20,000/-లు అంచనాలు తయారు చేయడమైనది. కావున, సదరు సిబ్బందికి 12 నెలల కాలమునకు జీతములు చెల్లించుట కొరకు రూ.35,20,000/-లు నగరపాలక సంస్థ జనరల్ నిధుల నుండి మంజూరు చేయుటకు స్థాయీ సంఘము వారి చర్చనీయాంశము కొరకు వ్రాసిన ప్రియాంబులు ఆమోదము కొరకు వుంచడమైనది.
(ఆర్.సి.వి1-103176/14).

6/1708- సర్కిల్-2 పరిధిలో ఎ.ఇ.-3 (Ele.) సర్వీసుల నిర్వహణ కొరకు స్థాయీ సంఘము వారు మంజూరు చేసిన కాలము ది.31-03-2014తో ముగియనున్నది. కనుక అధికారుల సూచన మేరకు ఏప్రియల్, 2014 నుండి మార్చి, 2015 వరకు అంచనా తయారుచేసి ఆమోదము కోరుచూ స్థాయీ సంఘము వారి ముందు వుంచడమైనది.

సర్కిల్-2 పరిధిలో జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం. పథకంలో అనేక మంచినీటి రిజర్వాయర్లు, పైపు లైన్లు, భూగర్భ మురుగునీటి పారుదల పైపు లైన్లు మరియు డ్రైనేజి పంపింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడమైనది. ఈ రిజర్వాయర్ల నందు గల భూస్టర్లు మరియు డ్రైనేజి పంపింగ్ స్టేషన్ల నిర్వహణ కొరకు సిబ్బంది కావలసియున్నది. కావున సర్కిల్-2 పరిధిలోని డ్రైనేజి పంపింగ్ స్టేషన్లు, సివిల్ వర్కు ఇన్‌స్పెక్టర్లు మరియు ఫైర్ సెక్షన్ నిర్వహణ కొరకు ఈ క్రింది విదముగా కాంట్రాక్ట్ వర్కర్ల

సేవలు అవసరమై వున్నది.

| క్రమ సంఖ్య | పని వివరము | కాంట్రాక్ట్ లేబర్ సంఖ్య | రోజులు | రేటు రూ. పై. | సంవత్సరమునకు కావలసిన మొత్తము రూ. పై. |
|---|---|---|---|---|---|
| 1 | డిప్లొమో | 2 | 365 | 365.38 | 266727.40 |
| 2 | స్కిల్డ్ | 3 | 365 | 317.30 | 347443.50 |
| 3 | అన్-స్కిల్డ్ | 18 | 365 | 257.70 | 1693089.00 |
| మొత్తము | | 23 | | | 2307259.90 |
| ఇ.యస్.ఐ. నిమిత్తము @ 4.75% | | | | | 109594.85 |
| ఇ.పి.ఎఫ్. నిమిత్తము @ 13.61% | | | | | 314018.07 |
| లేబర్ సెస్ @ 1% | | | | | 23072.60 |
| **మొత్తము** | | | | | **2753945.42** |

12 నెలలకు కావలసిన మొత్తము రూ.27,53,945.42 = రూ.27.54 లక్షలు

సర్కిల్-2 పరిధిలో ఎ.ఇ.-3 (Ele.) డ్రైనేజి పంపింగ్ స్టేషన్లు నిర్వహణ కొరకు 18 నెం.ల మజ్దూర్లు మరియు 3 నెం. స్కిల్డ్ మరియు 2 నెం. డిప్లొమో కాంట్రాక్టు వర్కర్ల సేవలు వినియోగించుటకుగాను వారి వేతనములు ఏప్రియల్, 2014 నుండి మార్చి, 2015 వరకు 12 నెలలకు షుమారు రూ.27.54 లక్షలు వ్యయము అగును. సదరు సర్వీసులు నిర్వహణకు అగు వ్యయము రూ.27.54 లక్షలు మంజూరు చేయుటకు మరియు కార్మికులకు నిర్ణయించబడిన కనీస వేతనం అమలు చేయునట్లు ఆమోదము కోరుచూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఇ11-156158/2014)

7/1709- శ్రీ పి.యస్.రంగనాయకులు, రిటైర్డ్ వర్కు ఇన్స్పెక్టరు తన అర్జీ నందు వారి భార్య అయిన శ్రీమతి పి.కృష్ణకుమారి గారికి ది.25-12-2012 నుండి ది.30-12-2012 వరకు "COPD with AE" నిమిత్తము ఆంధ్ర హాస్పిటల్స్, విజయవాడ నందు ఇన్‌పేషంటుగా చేరి ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.93,149/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము ది డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యూకేషన్, హైదరాబాదు వారు వారి యొక్క లేఖ L.Dis.No.59566(1)/MA-C/2013, Dt.30-01-14 నందు శ్రీ పి.యస్.రంగనాయకులు, రిటైర్డ్ వర్కు ఇన్స్పెక్టరు వారికి చెల్లించవలసిన మొత్తము రూ.92,849/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ జి.వో.యం.యస్. నెం.74, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం.యస్. నెం. 180, హెచ్.యం. అండ్ యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం.యస్. నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007ల ననుసరించి సిఫార్సు చేసినారు.

ది డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యూకేషన్, హైదరాబాదు వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.92,849/-లను (తొంభై రెండు వేల ఎనిమిది వందల నలభై తొమ్మిది రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ పి.యస్.రంగనాయకులు, రిటైర్డ్ వర్కు ఇన్స్పెక్టరు వారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C11-147007/2013).

8/1710 - శ్రీ ఆర్.మోహనరావు, రిటైర్డు బిల్లు కలెక్టరుకు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.004156/P2/513/ 2013-14, Dt.25-10-2013, నందు ఈ దిగువ తెల్పిన కమ్యూటెడ్ పించను లాభములను సిఫార్సు చేసినారు.

1) కమ్యూటేడ్ వాల్యూ రూ.2,77,147/-లు ఒకే మొత్తముగాను,

2) కమ్యూటెడ్ వాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేదీ నుండి గాని, లేదా కమ్యూటెడ్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గానీ ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.6,899/-ల నుండి రూ.2,759/-లు మినహాయింపు చేసి మిగిలిన రూ.4,140/-లు చెల్లించబడును.

కావున సదరు పింఛను లాభములు శ్రీ ఆర్. మోహనరావు, రిటైర్డు బిల్లు కలెక్టరుకు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C11-143616/2012).

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు:- అందరు అధికారులకు,
,, కమీషనరు గారికి,
,, నోటీసు బోర్డునకు.

## ది.26-03-2014న జరుగు స్థాయీ సంఘ సమావేశములో ప్రత్యేక అధికారి గారి అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు (Table Items)

9/1711- విజయవాడ నగరపాలక సంస్థచే శాశ్వత ప్రాతిపదికన నడపబడుచున్న మాతా శిశు సంరక్షణ కేంద్రములు (3) మరియు రిఫరెల్ ఆసుపత్రులు (2) 1. కొత్త పేట 2. రామరాజ్య నగర్ 3. రాజీవ్ నగర్ 4. రాణిగారి తోట మరియు 5. కృష్ణలంకలలో సేవలు అందిచుటకుగాను ఈ క్రింద తెలిపిన 22 మంది సిబ్బందిని కాంట్రాక్ట్ పద్ధతిపై వేర్వేరు ఉత్తర్వులు నందు నియమించుట జరిగినది మరియు వీరిని ప్రతి సంవత్సరము స్థాయీ సంఘము వారి అనుమతితో కొనసాగించుట జరుగుచున్నది.

| వ. నెం. | హోదా | మొత్తం పని చేయు సిబ్బంది (గత స్థాయీ సంఘము వారు ఆమోదించిన వారు) | ప్రస్తుత్తం పనిచేయు సిబ్బంది |
|---|---|---|---|
| 1 | వైద్యులు | 7 | 4 (3 Resigned) |
| 2 | డెంటిస్టులు | 2 | 2 |
| 3 | స్టాఫ్ నర్సులు | 3 | 3 |
| 4 | హెల్త్ అసిస్టెంట్లు | 2 | 2 |
| 5 | ల్యాబ్ టెక్నిషియన్ | 1 | 1 |
| 6 | థియేటర్ అసిస్టెంట్ | 1 | NIL (Died) |
| 7 | ఆయాలు | 2 | 2 |
| 8 | ల్యాబ్ అటెండెంట్లు | 4 | 4 |
| Total | | 22 Nos | 18 Nos |

చివరిసారిగా ప్రస్తుతం పనిచేయుచున్న పై 18 మందికి మూడు నెలలకు (ప్రస్తుత ఆర్థిక సంవత్సరము వరకు) ది.01.01.2014 నుండి ది.31.03.2014 తేది వరకు నెం.1652, ది.28.02.2014 తేది గల స్థాయీ సంఘము వారి తీర్మానము ప్రకారము కాంట్రాక్ట్ కాలమును పొడిగించుటమైనది. సదరు కాంట్రాక్ట్ కాలము ది.31.03.2014 తేదితో ముగియుచున్నది.

ప్రస్తుత్తము పని చేయుచున్న కాంట్రాక్ట్ సిబ్బంది 18 మంది యొక్క అవసరము ఉన్నందున వారి యొక్క కాంట్రాక్ట్ కాలమును ఒక సంవత్సరముపాటు అనగా ది.01.04.2014 నుండి ది.31.03.2015 తేది వరకు పొడిగించుటకు, అందుకు మూడు నెలలకు అగు వ్యయము రూ.18,40,800/-లను 2014-15 సంవత్సర బడ్జెట్‌లో కాంట్రాక్ట్ సిబ్బంది వేతనముల క్రింద చూపబడిన రూ.1,80,00,000/- ప్రొవిజన్ నుండి చెల్లించుటకు కోరుచున్న ఆఫీసు సూచన చదవటమైనది. (Rc.F1-160439/10)

10/1712- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని వాహనముల డిపో (Vehicle Depot) యందు 58 మంది డ్రైవర్లు మరియు 50 మంది క్లీనర్లు ఒక అసోసియేషన్‌గా ఏర్పడి కాంట్రాక్టు పద్ధతిపై వాహనములు నడుపుట మరియు వాహనములపై క్లీనర్లుగా పన్చియడం జరుగుచున్నది. సదరు డ్రైవర్లు మరియు క్లీనర్లను ప్రతి ఆరు నెలలకొకసారి కాంట్రాక్టు పొడిగించుచూ ది.1-1-2012 నుండి కొనసాగించడం జరుగుచున్నది. వారి యొక్క కాల పరిమితి స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.1558, తేది: 23-01-2014 ప్రకారము ది.01-10-2013 నుండి ది.31-03-2014 వరకు పొడిగించడం జరిగినది. సదరు కాల పరిమితి ది.01-04-2014 నుండి ది.30-09-2014 వరకు పాత నియమ నిబంధనల ప్రకారమే పొడిగించవలసియున్నది. మరియు అందులకు ఒక నెలకు అగు వ్యయము సుమారుగా రూ. 6.5 లక్షలు అగును. అనగా 6 నెలలకుగాను 39 లక్షలు అగును. సదరు మొత్తమును 2014-14 బడ్జెట్ అంచనాల యందు చూపడమైనది. కావున సదరు కాంట్రాక్ట్ డ్రైవర్లు

మరియు క్లీనర్ల కాల పరిమితి మరియొక 6 నెలలపాటు పొడిగింపు చేయు విషయములో తగు నిర్ణయము చేయవలసినదిగా స్థాయీ సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవటమైనది.
(ఆర్.సి.ఎఫ్.13-152909/2011)

11/1713 - స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.11/1367, తేది: 13-07-2013 ననుసరించి పట్టణ సమాజాభివృద్ధి విభాగము నందు కాంట్రాక్టు పద్ధతిపై రోజుకు రూ.312.50 పై.ల వేతనముపై పనిచేయుచున్న శ్రీ కె. అనిల్ కుమార్, ఎలక్ట్రీషియన్-కమ్-అటెండర్ గారి కాల పరిమితి ది.17-04-2014వ తేదీతో ముగిసినది.

అర్జీదారుని యొక్క సర్వీసు 16 సం.ల నుండి ప్రతి 89 రోజుల తదుపరి ఒక రోజు నిలుపుదలతో 11 నెలలకు ఒకసారి రెన్యువల్ చేయడం జరుగుచున్నది.

శ్రీ కె. అనిల్ కుమార్ గారు ప్రస్తుతము పట్టణ సమాజాభివృద్ధి విభాగం ద్వారా నిర్వహించు వేడుకలు, ఉత్సవములు, స్వయం సహాయక సంఘాల మీటింగ్‌లు, ట్రైనింగ్‌లు, గ్రామ సభలు నిర్వహణలందు లైటింగ్ మరియు సౌండ్ సిస్టమ్‌లు ఏర్పాటు చేయుట మరియు వాటి నిర్వహణ, కుట్టుమిషన్‌లు రిపేరు చేయుట, జనశ్రీ భీమాయోజన మరియు అభయహస్తం క్లైయిమ్స్ పరిష్కరించుటలో భీమామిత్రలా పనిచేయుట ఇవికాక అవుట్ టపా మొదలగు పనులు నిర్వహించుచున్నారు. కావున వారి సేవలు యు.సి.డి. క్షేత్ర మరియు ఆఫీసు విభాగాలలో అవసరమై యున్నవి.

యు.సి.డి. విభాగము నందు వారి 16 సంవత్సరముల అనుభవం వలన వారి తదుపరి సేవల ఉపయోగమనూ మరియు యు.సి.డి. విభాగము కాంట్రాక్టు పద్ధతిపై సర్వీసు చేయుచున్న 21 మంది కమ్యూనిటీ ఆర్గనైజర్లు, 3 జూ.స్పెషలిస్టులు మరియు ఒక స్పెషలిస్టుల సర్వీసులను దృష్టిలో వుంచుకొని అదే పద్ధతిపై శ్రీ కె. అనిల్‌కుమార్, ఎలక్ట్రీషియన్-కమ్-అటెండర్ గారి సర్వీసును ది.18-4-2014న నిలుపుదల చేసి మరియొక 11 నెలల కాలముపాటు అనగా ది.19-04-2014 నుండి 18-03-2015 వరకు ప్రతి 89 రోజుల తదుపరి ఒక రోజు నిలుపుదలతో ప్రస్తుతము చెల్లించుచున్న వేతనము రోజుకు రూ.312.50 పై.ల చొప్పున పొడిగించు విషయములో పున: పరిశీలించి నిర్ణయము తీసుకొను నిమిత్తము వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.యు4-127757/2013).

12/1714- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన **వెలిదెండ్ల హనుమంతరాయ కమర్షియల్ కాంప్లెక్సు** నందలి గ్రౌండ్ ఫ్లోర్ నందు గల 37 షాపులలో 35 షాపులకు లీజు కాలపరిమితి 25 సంవత్సరములు పూర్తిఅయినందున మరియు ఇటీవల ప్రభుత్వము వారు జారీచేసిన G.O.Ms.No.120 M.A, ది.31-03-2011 ననుసరించి మరియు విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించు A.P. Municipalities Receipts & Expenditure Rules-1968 నందలి రూల్.12 ప్రకారము సదరు షాపులకు తిరిగి వేలము నిర్వహించి లీజులు కేటాయించవలసియున్నది. తదనుగుణముగా ది.16-04-2011న అట్టి లీజుదారులందరుకు షాపులను ఖాళీ చేయు నిమిత్తము నోటీసులు జారీచేయబడినది.

ప్రస్తుతము లీజుదారులుగా ఉన్న వ్యాపారులను ఖాళీ చేయించి మరల అట్టి షాపులను టెండరు కం బహిరంగవేలము ద్వారా కేటాయింపు చేయు ప్రక్రియలో ఉన్న వాస్తవిక యిబ్బందులను రాబోయే కోర్టు వ్యాజ్యములను దృష్టిలో ఉంచుకొని, పై పేర్కొనిన రూల్.12 ప్రకారము క్రొత్తగా కేటాయింపులు చేయవలసిన ఆవశ్యకత దృష్ట్యా షాపులన్నింటిని విడివిడిగా టెండరు కం బహిరంగవేలం పద్ధతిలో కేటాయించుట కంటే గుత్తగా ఏదైనా వ్యాపారుల సంక్షేమ సంఘాలకు, యూనియన్‌లకు లీజుకిచ్చిన యెడల మరింత ప్రయోజనకరముగాను ఆర్థికముగా కూడా నగరపాలక సంస్థకు లాభసాటిగాను ఉండునని అంతేకాక ప్రైవేటు కమర్షియల్ కాంప్లెక్సుల లీజుల విషయములో ప్రజల నుండి వసూలు చేయుచున్న గుడ్‌విల్ తరహాలో నగరపాలక సంస్థకు కూడా అదనపు ఆదాయము సమకూరే అవకాశము ఉన్నందున ఆవిధముగా టెండరు కం బహిరంగ వేలములో బిడ్‌లను ఆహ్వానిస్తూ ది.06-09-2013న నోటిఫికేషన్ జారీచేయబడినది. సదరు ఆక్షన్ నోటీసు నందు ఈ క్రింది నిబంధనలను పొందుపరచడమైనది.

1. టెండరునందు వ్యక్తిగతముగా ఒక్కొక్క షాపునకు గానీ లేదా అన్ని షాపులకు రిజిష్టర్డు మర్చంట్స్ / ట్రేడర్స్ అసోసియేషన్లు / సంస్థలు గానీ పాల్గొనవచ్చును.

2. టెండరు తేదీ, సమయం, ప్రదేశము మార్చుటకు, టెండరు ఆమోదించుటకు, తిరస్కరించుటకు కమీషనరు గారికి పూర్తి అధికారము కలదు.

3. రిజిష్టర్డు మర్చంట్స్ / ట్రేడర్స్ అసోసియేషన్లు టెండరు పొందిన యెడల, ఆయా అసోసియేషన్ సభ్యులకు లాభ / నష్ట ప్రసక్తి లేని ప్రాతిపదికపై షాపుల కేటాయింపు చేసుకొని, అద్దెలు దామాషా పద్ధతిపై వసూలు చేయుటకు అనుమతించబడును.

4. రిజిష్టర్డు మర్చంట్స్ / ట్రేడర్స్ అసోసియేషన్ల విషయములో టెండరు పొందిన 7 రోజులలోగా షాపుల వారి అలాట్‌మెంట్ వివరములను మరియు ఆయా వ్యాపార కార్యకలాపాల వివరములతో సహా నగరపాలక సంస్థకు తెలియచేయవలయును.

5. షాపుల ఒక్కసారి జరిగిన అలాట్‌మెంట్‌లను కమీషనరు అనుమతి లేనిదే మార్పు చేయరాదు. మరియు అమలులో ఉన్న పేరు మార్పు నిబంధనలను అనుసరించవలయును.

సదరు నోటిఫికేషన్‌ను అనుసరించి M/s. V.H.R. Complex, అద్దెదారుల అభివృద్ధి సంఘము వారు మరియు M/s. Vijayawada A.M.C. Complex ట్రేడర్స్ అసోసియేషన్ వారు సదరు పేర్కొన్న 35 షాపులకు కలిపి ఏకముగా తీసుకొనుటకుగాను బిడ్‌లను సమర్పించియున్నారు. సదరు బిడ్‌లలో M/s. V.H.R. Complex, అద్దెదారుల అభివృద్ధి సంఘము వారు దాఖలు చేసిన బిడ్ అత్యధికముగా ఉండి, గుడ్‌విల్‌గా మొత్తము రూ.2,00,64,38/-లు అద్దె రూపములో నెలకు రూ.4,38,011/-లు పేర్కొనినందున, ఇది ఆర్థికముగా లాభసాటిగా ఉండటమేకాక, గత అనుభవాల దృష్ట్యా అధిక డిమాండు లేని షాపులు భర్తీ అవ్వక చాలా కాలయాపన జరిగే పరిస్థితిని కూడా నివారించే అవకాశము ఉన్నందున సదరు టెండరు ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారికి ది.30-10-2013న ప్రతిపాదనలు పంపిన మీదట స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.1528, ది.20-12-2013 ద్వారా **రూల్ ఆఫ్ రిజర్వేషన్** అనుసరించుచూ క్రొత్తగా టెండర్లను పిలువవలసినదిగా తీర్మానించినారు.

ప్రభుత్వము వారు G.O.Ms.No.836 M.A., dt.04-12-1980, G.O. Ms. No.267, dt.19-05-1989, G.O.Ms. No.253, dt.02-04-1993, G.O.Rt. No.293, dt.20-04-1998, G.O.Ms.No.63, dt.14-02-1996 ద్వారా షెడ్యూల్డ్ కులముల వారికి 15%, షెడ్యూల్ తెగల వారికి 6%, వికలాంగులకు 3% షాపులు కేటాయించవలసినదిగా ఉత్తర్వులు యిచ్చియున్నారు. దరిమిల నాయీ బ్రాహ్మణులు మరియు యితర వెనుకబడిన కులాల వారికి కూడా రిజర్వేషన్ కేటాయిస్తూ జి.ఓ.లు జారీచేయబడినవి. కానీ సదరు ఉత్తర్వులన్నియు Regulatioin of Receipts & Expenditure Rules నకు సవరణ చేసే షరతుపై జారీ చేయబడినది. కానీ నేటి వరకు సదరు రూల్స్ సవరణ జరిగియుండలేదు. నగరపాలక సంస్థ యిప్పటి వరకు క్రొత్తగా కట్టిన కాంప్లెక్సుల విషయములో రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను అమలుచేయుట జరుగుచున్నది.

పై పేర్కొనిన స్థాయీ సంఘము వారి తీర్మానము ప్రకారము టెండర్లు రద్దుపరుచుటకు మరియు సదరు టెండరుదారుడు చెల్లించిన E.M.D. మొత్తము రూ.50,18,825లు వాపసు చేయుటకు ఫైలు ప్రాసెస్ పెండింగ్‌లో ఉండగా సదరు టెండరుదారులు కమీషనరు గారిని కలిసి జి.ఓ. ప్రకారము రిజర్వేషన్ అమలు చేయుటకు వారి సంసిద్ధతను తెలియచేస్తూ లేఖ ఇచ్చియున్నారు. దరిమిలా సదరు విషయమై రూ.100/-లు నాన్ జుడీషియల్ స్టాంపు పేపరుపై అండర్ టేకింగ్‌ను కూడా యిచ్చియున్నారు.

సదరు టెండరులో ఆఫరు చేసిన మొత్తము లాభదాయకముగా ఉన్నందున మరియు తీర్మానములో పేర్కొనిన విధముగా రిజర్వేషన్‌లు అమలుచేయుటకుగాను సంసిద్ధత వ్యక్తము చేసినందున, సదరు తీర్మానము ప్రకారము రిజర్వేషన్‌లు అమలుచేసి పై పేర్కొనిన టెండరు కండిషన్‌లు ఖచ్చితముగా అమలు చేసే షరతుపై అత్యధిక టెండరుదారులైన M/s. V.H.R. Complex, అద్దెదారుల అభివృద్ధి సంఘము వారికి **వెలిదెండ్ల హనుమంతరాయ కమర్షియల్ కాంప్లెక్సు** నందలి షాపు నెం.1 నుండి 24 వరకు మరియు షాపు నెం.27 నుండి 35 వరకు లీజు కేటాయింపు చేయు విషయమై పునఃపరిశీలన చేసి, ది.13-09-2013 నాటి టెండరులో అధిక మొత్తము ఆఫరును ఆమోదించుటకుగాను కోరుచున్న ఆఫీసువారి సూచన చదవడమైనది. (Rc.N3-141962/2013)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

పు ర ప రి పా ల నా శా ఖ

శ్రీ టి. రామ్‌గోపాల్,
సూపరింటెండెంటు మరియు
సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.

టు
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

ఆర్యా,

విషయము:- సమావేశములు - స్థాయీ సంఘ సమావేశము - తీర్మానములు - పంపుట - గురించి.

-:-

ది.26-03-2014న జరిగిన స్థాయీ సంఘ సమావేశపు తీర్మానములు ఇందుతో పంపడమైనది.

భ వ దీ య,

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు.
,, కమీషనరు గారికి.

సెక్రటరీ ఇన్‌ఛార్జి.

**ది.26-03-2014న జరిగిన స్థాయీ సంఘ సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1/1703 | ఆమోదించడమైనది. |
| 2/1704 | ఆమోదించుచూ ది.01-04-2014 నుండి ది.31-3-2015 వరకు టెండర్లు పిలుచుటకు మరియు టెండరు ప్రక్రియ పూర్తియగునంత వరకు ప్రస్తుతము వున్న ప్రకాష్ ఆర్ట్స్ వారి నుండి దామాషా ప్రకారము అడ్వర్‌టైజ్‌మెంట్ టాక్సు వసూలు చేయుటకు తీర్మానించడమైనది. |
| 3/1705 నుండి 11/1713 వరకు | ఆమోదించడమైనది. |
| 12/1714 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |

సం./- టి.రామ్‌గోపాల్,
సూపరింటెండెంటు మరియు
సెక్రటరీ ఇన్‌ఛార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.

సం./- ఎం.రఘునందన రావు,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా.

// నకలు //